# పేదల సొంతింటి కల నెరవేరిన వేళ



మురహరిపల్లిలో లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలను పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే ముఠాగోపాల్

- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- ఇండ్ల సముదాయంలో సకల వసతులు
- బీజేపీ, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దు
- ఇప్పటికే 70వేల ఇండ్ల పంపిణీ చేశాం..
- రానివారు అధైర్య పడొద్దు..అర్హులందరికీ ఇస్తాం..
- హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు
- జిల్లా వ్యాప్తంగా పండుగలా డబుల్ ఇండ్ల పంపిణీ
- పాల్గొన్న మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, ఎమ్మెల్యేలు గోపాల్, వెంకటేశ్, డిప్యూటీ మేయర్ శ్రీలత


నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో డబుల్ ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు అందిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే వెంకటేశ్, మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి

**సిటీబ్యూరో/శామీర్‌పేట/మేడ్చల్ కలెక్టరేట్/మేడ్చల్, అక్టోబర్5(నమస్తే తెలంగాణ):** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం చరిత్ర సృష్టించిందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మురహరిపల్లిలో మంత్రి మల్లారెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి సికింద్రాబాద్, ముషీరాబాద్ నియోజకవర్గాలకు చెందిన 2,376 మందికి డబుల్‌బెడ్‌రూమ్ పట్టాలను పంపిణీ చేశారు.అదేవిధంగా నియోజకవర్గం పరిధి కొర్రెముల (వెంకటాపురం)లో నిర్మించిన 720 డబుల్ ఇండ్లను లబ్ధిదారులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పట్టాలు పంపిణీ చేశారు. అదేవిధం గా నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో 2845 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను ఉప్పల్, అంబర్‌పేట్, యాకత్‌పురా అసెంబ్లి నియోజకవర్గాల లబ్ధిదారులకు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్,ఎమ్మెల్యే వెంకటేశ్, నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి, కమిషనర్ రాజేందర్‌కుమార్, వైస్ చైర్మన్ మల్లేశ్‌తో కలిసి అందజేశారు. తూం కుంట మున్సిపాలిటీలో 1548 డబుల్ బెడ్రూం ఇండ్లను ఎమ్మెల్యే ముఠా గోపాల్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డితో కలిసి ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలను సాకరం చేసిందని చెప్పారు.డబుల్‌బెడ్‌రూమ్‌లను అర్హులైన వారందరికీ అందజేమన్నారు. అవకతవకలు, పైరవీలకు తావు లేకుండా నిస్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని మంత్రి చెప్పారు. డబుల్‌బెడ్‌రూమ్‌లు పొందిన ప్రతి ఒక్కరూ అదృష్టవంతులని ఆయన అన్నారు.లిఫ్ట్‌తో పాటు సకల వసతులు సమ కూర్చామన్నారు. మురహరిపల్లిలో నిర్మించిన డబుల్ ఇండ్లు హైటెక్ సిటీలో ఉన్న ఇండ్ల కంటే బాగున్నాయని చెప్పారు.అనంతరం డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ అధునాతన సౌకర్యాలతో డబుల్ ఇండ్లను నిర్మిం చడం వాటిని పంపిణీ చేయడం ఆనందంగా ఉందని, ఇప్పటికే 70వేల ఇండ్లను పూర్తి చేసి పేదలకు అందించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గోపాల్ మాట్లా డుతూ లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్‌లను అందించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటేశ్ మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ డబుల్ బెడ్‌రూమ్‌లు లేవని అన్నారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను 100శాతం అమలు చేశారని చెప్పారు.అనంతరం జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి మాట్లాడుతూ పోరాడి సాంధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గంథ్రాలయం సంస్థ చైర్మన్ దర్గాదయాకర్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్, జడ్పీటీసీ అనిత, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్, సుదర్శన్, అధికారులు పాల్గొన్నారు.నాగారంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.తూంకుంటలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమ, శైలజ, సునీ త, ప్రసన్నలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ చంద్రవతి, సికింద్రాబాద్ ఆర్డీవో రవి, నోడల్ ఆఫీసర్ చక్రవర్తి, స్పెషల్ అఫీసర్ దశరథ్‌సింగ్, తహసీల్దార్లు పాండునాయక్, సంధ్యారాణి, జయశ్రీ, ఈఈ నర్సింగ్‌రావు, ఏఈ లలిత, పాల్గొన్నారు.


తూంకుంటలో డబుల్ ఇండ్ల పట్టాలు అందజేస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు

### మళ్లీ కేసీఆర్‌నే గెలిపించుకుంటాం..


పేదల కోసం అనేక సంక్షేమ పథకాలతో, డబుల్ బెడ్ రూమ్ అందించిన సీఎం కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేస్తాం. చాలా ఏండ్లుగా అద్దె ఇండ్లలో ఉంటున్నాం. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నాం. మాకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు వచ్చిందని ఫోన్ రాగనే చెప్పలేని ఆనందంగా అనిపించింది. సొంతిటి కలను కేసీఆర్ సార్‌తో నిజమైంది. **-చైత్ర, అంబర్‌పేట్**

### కిరాయి కట్టలేక ఇబ్బందులు పడ్డాం..


నీను, నా భర్త ఇద్దరు దివ్యాంగులం. 20 ఎండ్లుగా కిరాయి ఇంట్లో కిరాయి కట్టలేక అనేక ఇబ్బందులు పడ్డాం. మా ఇద్దరికి పింఛన్ వస్తుంది. ఇప్పుడు సీఎం కేసీఆర్ దయతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం సంతోషంగా ఉంది. కేసీఆర్‌ను సార్‌ను మళ్లీ గెలిపించుకొంటాం. కేసీఆర్‌కు ధన్యవాదాలు.

**- అలివేలు- మాదన్నపేట్**

### సీఎంకు రుణపడి ఉంటాం..


నిలువనీడ లేని మా బతుకులకు నీడనిచ్చిన కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటాం. నేనే కాకుండా ఇంకో వందమందికి కేసీఆర్ సారుకు ఓటెయ్యిమని చెబుతా.నాతో పాటు పిల్లలను నా భర్త వదిలేసి మరో పెండ్లి చేసుకున్నాడు. అప్పటి నుంచి కిరాయి ఇంట్లనే బతుకుతున్నం. గూడు లేని మాకు డబుల్ బెడ్రూం ఇచ్చి దేవునులెక్క ఆదుకుంటుండు. **-అమీదా, తాళ్లబస్తీ దోమలగూడ**

## నేడు విద్యుత్ ఫీడర్ల మరమ్మతు

**శామీర్‌పేట, అక్టోబర్ 5:** 33-11కేవీ లక్ష్మాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ ఐడీఏ లక్ష్మాపూర్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా మూడుచింతలపల్లి, మూడు చింతలపల్లి పరిశ్రమలు, పోతారం గ్రామాల్లో శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

**కండ్లకోయ సబ్ స్టేషన్ పరిధిలో..**

**మేడ్చల్, అక్టోబర్ 5 :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న 11కేవీరెడ్డి నగర్ ఫీడర్‌పై ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు బిగ్ బాస్కెట్, జాతీయ రహదారి, ఇండియన్ పెట్రోల్ పంపు తదితర ప్రాంతాలకు సరఫరాలో కోత ఉంటుందని ఏఈ వెంకట్ గౌడ్ తెలిపారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

**కీసర, అక్టోబర్ 5:**కీసర మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ సత్తిరెడ్డితో కలిసి కలిసి భోగారం గ్రామానికి చెందిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు.


**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT : MEDCHAL**
**O.S.No. 129 of 2018**

**Between:-**
Smt. R.Pentamma And others ...Plaintiffs
And
Chelka Ashok & another ...Defendants
To
**D-1** Chelka Ashok, S/o. Late C.Sathaiah, Aged about 39 years,
**D-2** Chelka Peddiraju, S/o. Late C.Sathaiah, Aged about 37 years,
Both R/o. H.No. 1-36, Adarspalle Village, Shameerpet Mandal, Medchal District.

Take notice that the above named Plaintiff filed the above Suit against you and others for Partition and Separate Possession and the said suit is posted to **07-10-2023** for your appearance and filing of Written Statement. Hence you are hereby directed to appear either in person or through an Advocate on the said date i.e., **07-10-2023** at 10.30 a.m. before the above Court, failing which the matter will be decided basing on the documents available on record.

(BY ORDER OF COURT)
**M/s. P.ANJANEYULU,** Advocate
Counsel for the Plaintiffs
#1-10-28/234/68,
Nagarjuna Nagar Colony, Kushaiguda,
ECIL, Hyderabad-500 862,
**Cell: 9704907373.**

**PUBLIC NOTICE**

My client M/s. Vamshi Group Rep. by its MD. S. Mallesh, S/o. Late Mallaiah, R/o. Aliabad, Shamirpet Mandal, Medchal-Malkajgiri District entered into an Agreement of Sale Dated 29th day of September, 2023 with Sri Burigalla Satyanarayana, S/o. Buchaiah, R/o. Uddemarri Village, Muduchinthalapally Mandal, Medchal-Malkajgiri District for purchase of Agricultural land in Survey No. 99/3/3 admeasuring Ac. 2-00 Guntas, situated at Uddemarri Village, Muduchinthalapally Mandal, Medchal-Malkajgiri District, bounded on the North by: Mango Garden, South by: Road, East by: Agriculture land of A.Anjaneyulu, West by: Agriculture land of Jayaplareddy, paid token advance and part payment of sale consideration.

If any person or persons having any claim, right, title or interest over the said property may contact the undersigned with relevant documents of title within (7) days hereof, failing which, my client will complete the transaction by executing Registered Sale Deed in his favour and the objections, if any, raised thereafter shall not be valid and deemed to have been waived.

**SRI CHINTALA YADAIAH, REDDABOINA ANJAIAH, CH. RAJU**
Advocates
# H.No. 23-78/11,15th Cross,
R.K. Nagar, Anandbagh, Malkajgiri,
Hyderabad, **98492 69006, 9701814442.**


## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

**జవహర్‌నగర్, అక్టోబర్ 5:** మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని మేయర్ మేకల కావ్య అన్నారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కావ్య ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ కార్పొరేషన్ అంతటా శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించాలని, బతుకమ్మ చీరలకు ప్రతి ఆడబిడ్డకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నూతన కార్పొరేషన్ కార్యాలయం ఏర్పాటు కోసం 5ఎకరాల స్థలం కేటాయించాలని కోరుతూ కలెక్టర్‌కు తీర్మానం చేశారు. డ్రైనేజీ, రోజ్‌గార్డెన్ సమీపంలో అవుట్‌లెట్ సమస్య, శానిటేషన్ వంటి పలు మౌలిక వసతుల కోసం రూ. 68లక్షలను కేటాయిస్తూ ఏకగ్రీవంగా సభ్యులు తీర్మానం చేస్తూ ఆమోదం తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగుల జీతభత్యాలు పెంపుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు, ఆర్వో ప్రభాకర్‌యాదవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కావ్య, కమిషనర్ రామలింగం స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ మేకల కావ్య

## జీవో 142 రద్దు చేయాలని ఎమ్మెల్సీకి వినతి

**శామీర్‌పేట, అక్టోబర్ 5:** జీవో 142ను రద్దు చేయాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారులు కోరారు. ఈ మేరకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మానవ వనరుల హేతుబద్ధీకరణ కోసం జీవో 142 ఆగస్టు 22న విడుదలైన జీవోతో జనాభా ప్రాతిపదికన కాకుండా ఇష్టానుసారంగా పోస్టులు కేటాయించారని తెలిపారు. ఒకే క్యాడర్ సిబ్బంది అందరిని ఒక జిల్లాకు మరో క్యాడర్ సిబ్బంది అందరిని మరొక జిల్లాకు కేటాయించడంతో జిల్లాలోని అన్ని క్యాడర్‌ల సిబ్బంది ఉండే అవకాశం లేదన్నారు. ఈ విభజన చూస్తే ఒక జోన్‌లో సాంక్షన్ పోస్టుల కంటే కేటాయించిన పోస్టుల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. ఈ కేటాయింపు విధానం రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధం అన్నారు.

ఈ జీవో వల్ల ఉద్యోగులకు, ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ జీవో రద్దుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఆనంద్, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ కోణం శ్రీకాంత్, డాక్టర్ నిర్మాణ, డాక్టర్ మనుపప్పన్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ నవనీత, డాక్టర్ మమత, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు వినతి పత్రాన్ని అందజేస్తున్న వైద్యాధికారులు